క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పులివెందుల రూరల్ : పట్టణంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పులివెందులలోని బైపాస్‌రోడ్డు విస్తరణకు సంబంధించి కరెంట్‌లైన్ సిఫ్టింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె కొత్తపల్లి 33/12 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రూరల్ ఏఈ మురళీకృష్ణ తెలిపారు. పట్టణ ప్రజలు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు, రైతులు సహకరించాలని వారు కోరారు.

నేడు లింగాలలో..

లింగాల : మండల కేంద్రంలోని 33 కేవీ సబ్‌స్టేషన్‌లోని లింగాల ఫీడర్‌లో సాంకేతిక లోపం తలెత్తిందని దానిని ఆదివారం ఉదయం సవరించేందుకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ రమేష్ తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, ఇందుకు రైతులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

రక్తదానంతోనే ప్రాణదానం



రక్తదానం చేస్తున్న యువకులు

పులివెందుల టౌన్ : రక్తదానంతోనే ప్రాణదానమని సర్వజన ఆసుపత్రి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి అన్నారు. శనివారం స్థానిక సర్వజన ఆసుపత్రిలో బాబుజగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని యువకులచే రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దళితుల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఉపరాష్ట్రపతి బాబుజగ్జీవన్‌రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి, పథాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ వరలక్ష్మిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న యువకులు, సిబ్బంది 15 మంది రక్తదానం చేశారు. అనంతరం యువకులకు వారు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. రక్తనిధి మెడికల్ అధికారి డాక్టర్ రేవతి, వైద్యులు, రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ముస్లిం ఉపవాసాలు చేయాలి



విందు ఏర్పాటు చేస్తున్న భక్తులు

జమ్మలమడుగు : రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం తప్పకుండా ఉపవాస దీక్షలు కొనసాగించాలని జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్‌షా సాదిక్‌పాషాఖాద్రీ తెలిపారు. శనివారం పట్టణంలోని జామియా మసీదులో ఉపవాస దీక్షలు చేసిన భక్తులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మత గురువులు యాసీన్ పాషాఖాద్రీ, ముజిమ్మిల్ పాషాఖాద్రీ, ఖాసీంపాషాఖాద్రీ, అతాఫ్ పాషాఖాద్రీ, షామీర్‌బాషా, మదార్‌బాషా, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం



వృద్ధులకు అన్నదానం నిర్వహిస్తున్న శ్రీధర్‌రెడ్డి

సింహాద్రిపురం : మండలంలోని నంద్యాలంపల్లె గ్రామానికి చెందిన వైజీఆర్ ట్రస్ట్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ స్టేట్ జనరల్ సెక్రటరి శ్రీధర్‌రెడ్డి తల్లి వెంకటసుబ్బమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగపట్నం సమీపంలోని ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం

కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య నగర కార్యదర్శి కె.శివశంకర్ డిమాండ్ చేశారు. కడప నగరంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ విద్యార్థులకు మే 30 వరకు సెలవులు ప్రకటించారన్నారు. అయితే నగరంలోని నారాయణ, శ్రీ చైతన్య లాంటి కార్పొరేట్ విద్యా సంస్థలు నీట్, ఎంసెట్ షార్ట్ టర్మ్ పేరుతో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. మండే ఎండల్లో విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట ధర్నా చేపట్టినప్పటికీ ఆర్ఐఓ స్పందించకుండా కాలేజీ యాజమాన్యంతో కుమ్మక్కై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం.. జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం



పులివెందులలో వైఎస్ మనోహర్‌రెడ్డికి హారతి పడుతున్న మహిళలు



ముద్దనూరు ప్రచారంలో ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి



తొండూరు : ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మధురెడ్డి, తదితరులు

పులివెందుల రూరల్ : రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి సీఎంగా గెలిపించుకుందామని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని 20వ వార్డులో వార్డు కౌన్సిలర్ శ్యామల, వైఎస్సార్‌సీపీ నాయకుడు నర్సారెడ్డిల ఆధ్వర్యంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లపాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమన్నారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న అవినాష్ రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ముందుగా ఆ వార్డులోని మహిళలు వైఎస్ మనోహర్‌రెడ్డికి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అలాగే 21వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మీ భార్గవితో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సివిల్‌సప్‌లైస్ హోల్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధరరెడ్డి, వైస్ చైర్మన్ హఫీజ్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు కిషోర్, చంద్రమౌళి, ఆలయాల చైర్మన్‌లు సుధీకర్‌రెడ్డి, ప్రసాద్, నూరుబాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్, సోపాల వీర, చంద్రమౌళి, భాస్కర్, వీరారెడ్డి, చలపతి, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో విప్లవం తెచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రెండోసారి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డిలు ప్రజలను కోరారు. శనివారం మండలంలోని పెనికలపాడు, నొస్సంవారిపల్లె, కొత్తపల్లె, కొసినేపల్లె గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ సచివాలయాలు, వలంటీర్ల ద్వారా పథకాలు ఇంటివద్దకే చేరవేస్తున్నారని వారు తెలిపారు. మళ్లీ సంక్షే పథకాల అమలు, అభివృద్ధి జరగాలంటే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డికి, ఎమ్మెల్యేగా తనకు ఓటు వేసి గెలిపించాలని సుధీర్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఎంపీపీ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : రాష్ట్రంలో మళ్లీ జగన్ ప్రభుత్వాన్ని తెచ్చుకుని రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డిలు తెలిపారు. శనివారం మండలంలోని కృష్ణంగారిపల్లె, గుండ్లమడుగు గ్రామాల్లో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా స్థానిక నాయకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటా ప్రచారం చేస్తూ జరుగబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్ అవినాష్‌రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని వారు ప్రజలను కోరారు. సర్పంచ్ రమణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి, గుండ్లమడుగు గంగాధర, స్థానిక రాష్ట్ర డైరెక్టర్లు రవీంద్రారెడ్డి, సురేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల పరిశీలకులు బండి రామమునిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, తాలూకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు యల్లారెడ్డి, రమేష్‌రెడ్డి, చలమారెడ్డి, భాస్కర్‌రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : ముఖ్యమంత్రి జగనన్నతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని గంగారపువాండ్లపల్లె, సురభి రెడ్డివారిపల్లె, బండ్లయ్యగారిపల్లె, దళితవాడల్లో ఆయన ప్రచారం నిర్వహించి మాట్లాడారు. జగనన్నతో పాటు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించు కునేందుకు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేయాలని ప్రజలను కోరారు. జగనన్న వస్తే మంచి చేస్తాడన్నారు. చంద్రబాబు వస్తే అందరి కడుపులు కొట్టి వారి కార్యకర్తలకు పంచి పెడతాడన్నారు. మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీబాలకృష్ణ, అధ్యక్షుడు సురేష్‌రెడ్డి శేషారెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, సర్పంచులు మల్‌రెడ్డి, శ్రీనివాసులు, ఎంటీసీ మోహన్ రెడ్డి, డీలర్ ఉత్తమారెడ్డి, తులసి, పార్టీ నేతలు నాగిరెడ్డి, వెంకటరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నుకుందామని లింగాల మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని మురారి చింతల గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. లింగాల మండలం అంటే వైఎస్ కుటుంబానికి దత్తత మండలంగా పేరు గాంచిందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఏకపక్షంగా వైఎస్సార్ కుటుంబానికి అండదండలుగా ఉండటమే ఇందుకు నిదర్శనమన్నారు. మండలంలో అన్ని గ్రామాలకు సాగు, తాగునీరు అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు ఎనలేని కృషి చేశారన్నారు. తిరిగి 2024లో ఎమ్మెల్యేగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, కడప పార్లమెంటరీ కన్వీనర్లు సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లింగాల, చిన్నకుడాల సింగిల్ విండో అధ్యక్షులు ఏవీ శ్రీనివాసరెడ్డి, రామాంజులరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్నా రమేష్‌కుమార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు శివారెడ్డి, గంగాధరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : నవరత్నాల రూపకర్త, సంక్షేమ, అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి ఆదరించాలని సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజనేయులురెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. చిన్నమాచుపల్లిలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారంలో ఆయన ఇంటింటికి వెళ్లి ఆ ఇంటికి జరిగిన మేలును వచ్చిన సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిని, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, బుజ్జిరెడ్డి, చంటి, సుబ్బారావు, నాగముని, జీఎస్ భాస్కర్‌రెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, ఎం.రవిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసరాజు, సత్యరాజు, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, నిత్యపూజయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందజేస్తున్న సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను ప్రొద్దుటూరు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కోరారు. శనివారం మండలంలోని బి.కొత్తపల్లె, బెడుదూరు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. మండల నాయకుడు చింతారాజారెడ్డి, రాష్ట్ర కనీస వేతనాల సలహా కమిటీ చైర్మన్ ఓంటెద్దు రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, చింతా నవజ్యోత్‌రెడ్డి, స్థానిక నాయకులు నాగిరెడ్డి, వెంకటరమణ, పెద్దయ్య, గబ్బర్ సింగ్, రేణుక పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి అధికారంలోకి మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని, అలాగే అవినాష్‌రెడ్డిని ఎంపీగా గెలిపించేందుకు ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డిలు తెలిపారు. శనివారం మండలంలోని అగ్రహారం, నిడివెలగల గ్రామాల్లో వారు పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కిషోర్‌రెడ్డి, ఎంపీపీ అరుణ, రామ్మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, హైటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి, సాంబశివారెడ్డి, నాగేంద్రరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, నరేంద్రనాథ్‌రెడ్డి, రమణారెడ్డి, బోర్ వెంకట నాగిరెడ్డి, వెంకటరామిరెడ్డి, నీలకంఠారెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, సదాశివారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



లింగాల : ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి



చక్రాయపేట : ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయమని ప్రజలను అభ్యర్థిస్తున్న వైఎస్ కొండారెడ్డి



చెన్నూరు : ప్రచారం చేస్తున్న నరేన్ రామాంజులురెడ్డి



కొండాపురం : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



సింహాద్రిపురం : మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న గండ్లూరి వీరశివారెడ్డి, తదితరులు

వైఎస్ అవినాష్‌రెడ్డిపై ఆరోపణలు మానుకోండి

– వైఎస్ షర్మిలపై మండిపడ్డ వైఎస్సార్‌సీపీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పులివెందుల : బద్వేలు నియోజకవర్గంలో వైఎస్ షర్మిల పర్యటనలో కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడుకోవాలి తప్ప వైఎస్ అవినాష్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేయడం పద్ధతి కాదని వాటిని మానుకోండి అని రాష్ట్ర సివిల్‌సప్‌లై డైరెక్టర్ హోల్ గంగాధరరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జ్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ కోడిరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్‌బాబులు తెలిపారు.

శనివారం వారు పులివెందులలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, అలాంటి పార్టీలో షర్మిల చేరి అపద్దపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. మళ్లీ ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే మూడుపార్టీలు కలిసి వస్తున్నాయని, నాలుగోపార్టీ మీ కాంగ్రెస్ పార్టీ అని ఎన్ని పార్టీలు ఏకమై వచ్చినా జిల్లాలో అవినాష్‌రెడ్డి చేసిన మంచి పనులే ఆయనను మళ్లీ ఎంపీగా భారీ మెజార్టీతో ప్రజలే గెలిపిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అడ్డంగా చీల్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని తెలిసినా కేవలం చంద్రబాబుతో కుమ్మక్కై అడ్డగోలుగా వైఎస్ అవినాష్‌రెడ్డి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వివేకానందరెడ్డిని చంపిన వారితో కుమ్మక్కై లేనిపోని అబాండాలు అవినాష్‌రెడ్డి మీద వేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడటం మానుకోవాలని వారు హితవు పలికారు. వైఎస్ షర్మిల ప్రచారంలో దిగజారుడు మాటలు మాట్లాడటం ఇకనైనా మానుకోవాలని వారు హెచ్చరించారు.

లింగంపల్లె వాటర్ గండికి వెలుతున్న నీరు



కడప లింగంపల్లె వద్ద ఉన్న వాటర్‌గండికి వెలుతున్న నీరు

చెన్నూరు : కడప నగర ప్రజల దాహార్తి తీర్చేందుకు గండికోట, మైలవరం జలాశయం నుంచి పెన్నా నది ద్వారా వదిలిన నీరు ఫాతిమా మెడికల్ కాలేజీ వెనుక భాగంలోని కెనాల్ కాలువ నుంచి రాచినాయపల్లి గ్రామం వద్ద బుగ్గ వంక ద్వారా ఓబులంపల్లి గ్రామ సమీపంలో ఉన్న బుగ్గవంక నుంచి పెన్నా నదిలోకి మళ్లించారు. కడప నగరానికి దాహార్తి కోసం వాటర్ గండి వద్ద ఏర్పాటుచేసిన పంపింగ్ స్కీం వరకు నీరు చేరాయి. అక్కడ నుంచి పెన్నా నది ద్వారా సిద్ధవటం మండలం లింగంపల్లి వద్ద కడప నగరానికి దాహార్తి కోసం నిర్మించిన వాటర్ గండి పంపింగ్ స్కీం వరకు నీరు వెలుతుంది. కడప కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని కడప కార్పొరేషన్ అధికారులు ఆదినిమ్మాయపల్లి ఆనకట్ట కేసీ కెనాల్ అధికారులు పర్యవేక్షణలో నీటి సరఫరా జరుగుతోంది. మైలవరం జలాశయం నుంచి 140 నుంచి 160 క్యూసెక్కుల వరకు నీరు విడుదల చేశారు.

వైఎస్సార్‌సీపీలో 20 కుటుంబాలు చేరిక



పొన్నంపల్లెలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : వైఎస్సార్‌సీపీ పార్టీలో మైలవరం మండలం పొన్నంపల్లె గ్రామానికి చెందిన 20 కుటుంబాలు మాజీ మంత్రి పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి వర్గీయులు శనివారం మాజీ సర్పంచ్ బాబు, చిన్నబాబు ఆధ్వర్యంలో చేరారు. వీరికి ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి పార్టీ కండువావేసి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డిల గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి తనయుడు పొన్నపురెడ్డి వెంకటశివారెడ్డి, మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, సర్పంచ్ జగదీశ్వర్‌రెడ్డి, రామాంజనేయ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గంగమ్మ జాతర



చలువ పందిళ్లు

చెన్నూరు : స్థానిక బస్టాండ్ సమీపంలో పీర్ల చావిడి వద్ద ఆదివారం గంగమ్మ జాతరను నిర్వహించేందుకు కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం ఉదయం నుంచి గంగమ్మ, పెద్దమ్మ అమ్మవార్లను ఏర్పాటు చేసేందుకు మందిరాలు ఏర్పాటు చేసి దారి పొడవునా పందిర్లు ఏర్పాటు చేశారు. జాతర జరుగుతున్న ప్రాంతాన్ని సీఐ పార్థసారథి పరిశీలించారు. శనివారం అర్ధరాత్రి నుంచి జాతర మహోత్సవం మొదలవుతుంది. గొల్ల పుల్లయ్య గారి వీధిలో గంగమ్మ పెద్దమ్మ మట్టి విగ్రహాలను కుమ్మర్ల చేత తయారు చేయించి అక్కడ ప్రత్యేక అలంకరణతో జాతర జరిగే ప్రాంతం వరకు ఊరేగింపు నిర్వహిస్తారు. సాయంత్రం మూడు గంటల నుంచి జాతర జరిగే ప్రాంతంలో తిరుణాల మహోత్సవం నిర్వహిస్తారు. పెద్ద ఎత్తున మహిళలు బోనాలతో అక్కడికి చేరుకుంటారు. అలాగే చెన్నూరు కొత్త రోడ్డు దగ్గరలోని ఆసనం వద్ద ఆదివారం ఉదయం 8 గంటల నుంచి న్యూ కేటగిరి వృషభ రాజములచే బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి బహుమతిగా రూ.40 వేలు, రెండవ బహుమతి రూ.30 వేలు, మూడో బహుమతి రూ.20 వేలు, నాలుగో బహుమతిగా రూ. 10వేలు, ఐదవ బహుమతిగా రూ.5000 వేలు నిర్ణయించారు.

9న పంచాంగ శ్రవణం

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి (అమ్మవారి శాల) ఆలయంలో క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 9న మంగళవారం సాయంత్రం 5 గంటలకు పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్యసభ కార్యదర్శి నాగేశ్వరరావు తెలిపారు.

వడదెబ్బకు అప్రమత్తతే శ్రీరామరక్ష

వడదెబ్బపై నిర్లక్ష్యంపై వహిస్తే ప్రాణాలకు ముప్పు



ఎర్రగుంట్లలోని ప్రభుత్వ ఆసుపత్రి

ఎర్రగుంట్ల : ఎండ తీవ్రత అధికమైంది. ప్రస్తుతం జిల్లాలో 40-42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్నాయి. ఎండలో ఎక్కువగా గడిపితే డీహైడ్రేషన్(శరీరంలో నీటి శాతం తగ్గడం) డయేరియా(విరేచనాలు) తదితర సమస్యలతో ఇబ్బంది పడే అవకాశముంది. ఈ నేపథ్యంలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎర్రగుంట్ల, చిలంకూరు పీహెచ్‌సీ వైద్యాధికారులు తెలియజేశారు.

ప్రజలు వేసవిలో వీలైనంతగా పని చేయకుండా ఉండటం మంచిది. ఉదయం సాయంత్రం మాత్రమే ప్రజలు పనులు చేసుకోవడం మేలు. ఎండలో ఎక్కువ సేపు పని చేస్తే చర్మం పొడి బారడం, కళ్లు ఎరుపెక్కడం, ఒళ్లు మంటలు, నొప్పులు వస్తాయి. ఒక్కోసారి అపస్మారక స్థితిలోకి వెళ్లే అవకాశం ఉంది. ఇలాంటి తరుణంలో వడదెబ్బకు గురైన బాధితులను చల్లని ప్రాంతంలో ఉంచి చల్లని గాలి తగిలేలా చూడాలి, ఉష్ణోగ్రత ప్రభావం తగ్గని పక్షంలో దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించాలి.

వేసవిలో చేయకూడని పనులు..

- ఎండ తీవ్రత అధికంగా ఉంటే ఎక్కువగా తిరగరాదు.
- మద్యం సేవించరాదు.
- రోడ్లపై మీద చల్లని రంగు పానీయాలు తాగరాదు.
- రోడ్లపై అమ్మే కలుషిత ఆహారం తినరాదు.
- వేసవిలో మాంసాహారం తగ్గించాలి
- నూనె నలో వేయించిన ఆయిల్ ఫుడ్ ఎక్కువగా తిన కూడదు.

వేసవిలో చేయాల్సిన పనులు

- నీరు, పళ్ల రసాలు, కొబ్బరి నీటితో పాటు, ద్రవ ప్రదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి
- రోజుకు కనీసం 15 గ్లాసుల నీటిని తాగాలి
- పరిశుభ్రత ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి
- రోజుకు రెండు పూటలా స్నానం చేయాలి
- భోజనం మితంగా చేయాలి
- లేత వర్ణం, తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి
- ఆరుబయట పడుకున్నప్పుడు దోమ తెరలు వాడాలి
- బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు తీసుకువెళ్లాలి
- చల్లని ప్రదేశంలో ఉండేందుకు ప్రయత్నించాలి
- తాజా కాయగూరలు, ఎక్కువగా తీసుకోవాలి
- పరిసరాల పరిశుభ్రత పాటించాలి

వడదెబ్బలకు ప్రథమ చికిత్స

- వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడల ప్రదేశానికి చేర్చాలి
- ఐస్ నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం బాగా తుడవాలి
- శరీరం సాధారణ ఉష్ణోగ్రతకు వచ్చే వరకూ ఇలానే చేస్తూ ఉండాలి
- ఉప్పు కలిపిన మజ్జిగను తాగించాలి లేని పక్షంలో గ్లూకోజు ద్రావణం తాగించాలి
- వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు తాగించరాదు
- వడదెబ్బ తగిలితే వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలి.